విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, సోమవారం 29, సెప్టెంబరు 2025

మనుషుల్ని చంపగలరేమో కానీ వారి ఆశయాలు చంపలేరు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్
ఘనంగా సర్దార్ భగత్‌సింగ్ 118వ జయంతి

విశాలాంధ్ర-గుంతకల్లు: మనుషులను చంపగలరేమో కానీ వారి ఆశయాలను చంపలేరుని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో గుంతకల్లు బి.టీ పక్కిరప్ప భవన్‌లో స్వాతంత్ర సమర యోధులు యువకిశోరం సర్దార్ భగత్‌సింగ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు జగదీశ్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు.. ఉరితాడును పూల మాలగా ధరించిన భగత్‌సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్ ,పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట నాయక్, నియోజకవర్గం కోశాధికారి అఖిల్‌కుమార్, పట్టణ సహాయ కార్యదర్శి మధు, శ్రీకాంత్, రాము, ముస్తఫా, మహేంద్ర, అనిల్, హరి, వేణు, పవన్ పాల్గొన్నారు.

నాయకులు సంతోష్‌కుమార్ మాట్లా డుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చూపిన త్యాగస్ఫూర్తి, ధైర్యసాహసాలు, విప్లవవాద ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని, దేశంలో పెరుగుతున్న అసమానతలు, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వ్యసనం, కార్పొరేట్ దోపిడీ వంటి సమస్యలను ఎదుర్కోవడంలో యువత భగత్‌సింగ్ ఆత్మ స్ఫూర్తిని అవలంబించాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లయ్యస్వామి మాట్లాడుతూ విద్య, ఉపాధి, క్రీడలు, సాంస్కృతిక కార్యకలా పాలలో యువతకు అవకాశాలు లభించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో భగత్‌సింగ్ పోరాటం చూపిన మార్గంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, సహాయ కార్యదర్శులు ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర కార్యదర్శి శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ ఆనంద్ నగర కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు బాబ్జాన్ ప్రశాంత్ ఏఐవైఎఫ్ నాయకులు రాంబాబు సురేంద్ర,అశోక్, కన్న,తేజ తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్

విశాలాంధ్ర-రాయదుర్గం : ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏపిఎన్జీఓ భవన్‌లో ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు జరిపారు ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ విప్లవ వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు, నేటి యువతకు మార్గదర్శి స్ఫూర్తిదాయకుడు సర్దార్‌భగత్‌సింగ్ స్ఫూర్తితో నవయువ భారత నిర్మాణంలో యువతపాత్ర ఎంతో కీలకం అన్నారు. అటువంటి యువత నేడు మాదక ద్రవ్యాలకు బానిసలై యువ శక్తి నిర్వీర్యం అవ్వడం.. దేశ ప్రగతికి విఘాతం కలుగుతుందని ఏఐవైఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సెప్టెంబరు 28 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యువజన చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు పరచాలని దేశవ్యాప్తంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. శంకర్, గంగాధర్, సురేష్, మారేష్, నాగరాజు, హనుమంతు, శ్రీధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర-అనంతపురం : ఏ.ఐ.ఎస్.ఎఫ్-ఏ.ఐ.వై.ఎఫ్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో నగర ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న సర్దార్ భగత్‌సింగ్ విగ్రహం ప్రాంగణంలో ఆయన 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి విద్యార్థి, యువ నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏ.ఐ.వై.ఎఫ్

యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: స్వాతంత్ర పోరాట యోధులు సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి పవన్ గర్ల్స్ కన్వీనర్ మౌలిక నియోజకవర్గం ఉపాధ్యక్షులు మురళి సహాయ కార్యదర్శి బాలు హర్షవర్ధన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరికొయ్యను ముద్దాడిన ధీరుడు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని విజన్ హై స్కూల్లోషాహిద్ సర్దార్ భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా యాడికి లియోక్లబ్, స్థానిక యువతీ యువకుల సమక్షంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజన్ హై స్కూల్ విద్యాసంస్థల అధినేత విశ్వనాధ్ మాట్లాడుతూ కేవలం 23 సంవత్సరాల వయస్సులో భారత స్వాతంత్రం కోసం ఉరికొయ్యను ముద్దాడిన అమర వీరుడని కొనియాడారు. లాలా లజపతిరాయ్ హత్య అనంతరం ఆయన రక్తం మరిగి పోలీస్ అధికారి స్కాట్‌ను కాల్చబోయి సాండర్స్‌ను కాల్చి తన శైలిని బ్రిటిష్ వారికీ తెలియజేసి ఉరికంభాన్ని ముద్దాడాడని, తను చిందించిన రక్తం యువ భారత్‌ను మేల్కొల్పాలని ఆయన ప్రాణం వదిలే సమయంలో "ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ తుది శ్వాస విడిచారు అన్నారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ధైర్యంగా అన్ని రంగాల్లో రాణించి నవ భారత్ నిర్మాణంలో పాల్గొనాలని లియో క్లబ్ సభ్యులు విశ్వం, అమర్, శేఖర్, కార్తీక్, శ్రీనివాస్ ఆచారి పేర్కొన్నారు.

'బెల్టు' తీసేవారేరీ..?

- ఉరవకొండ మండలంలో ముఖ్యమంత్రి ఆదేశాలు బేఖాతర్
- విచ్చలవిడిగా బెల్టుషాపుల నిర్వహణ.. అనధికార బార్లు
- మద్యానికి బానిసవుతున్న యువత

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో ఎక్కడ కూడా బెల్ట్ షాపులు నిర్వహించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినప్పటికీ ఉరవకొండ మండలంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. గుడి బడి నివాస ప్రాంతా లనే తేడా లేకుండా బెల్ట్ షాపుల ద్వారా యథేచ్చగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ఉరవకొండ పట్టణంలో అనాధికార బారు, బెల్ట్ షాపులతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా రేయింబవళ్లు విక్రయాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ కన్నా అదనంగా ధరలకు విక్రయిం చడమే కాకుండా ఉదయం 6 గంటలకే మద్యం షాపులు తెరుచుకుంటున్నాయి మండలం లో 6 మద్యం దుకాణాలు ఉండగా వాటికి సమాంతరంగా బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. విద్యార్థులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారని వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు జోరుగా సాగుతుండడంతో వయస్సుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అనేకమంది యువత మద్యం సేవించి రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో మద్యం ఏరులైపారుతున్న అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న లైసెన్స్ కలిగిన వైన్స్ షాపుల్లో లభించని వివిధ రకాల బ్రాండ్ల కూడా బెల్ట్ షాపులలో దొరుకుతున్నాయి. బెల్ట్ షాపులలో కల్తీ మద్యం అమ్మకాలు చేస్తున్నట్టు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఒకప్పుడు బెల్టు షాపులు గ్రామానికి రెండు మూడు భయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో ఉన్న కిరణా షాపుల్లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి అయినా వీరికి మద్యం లభిస్తుంది. ఎక్కువ శాతం అధికార పార్టీకి చెందిన నాయకులే మద్యం షాపులు, అనధికార బార్లు, బెల్ట్ షాపులు నిర్వహిస్తుం డడంతో ఆబ్కారి శాఖ, పోలీసులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

డీజెడ్ బిఐ.కామ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-అనంతపురం : డీజెడ్ బిఐ.కామ్ వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం స్థానిక గెస్ట్ హౌస్‌లో ప్రారంభించారు. డి జెడ్ బిఐ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు అనే ఒక స్టార్ట్ అప్ కంపెనీ . ఇది ప్రపంచ నలుమూలల ఉన్న ఎవరైనా స్వస్థత ఆయుష్ చికిత్సలను (ఆయుర్వేద, యోగ నాచురోపతి, యునాని, సిద్ధ హోమియోపతి) కోరుకునే వారికోసం ఆన్‌లైన్ వేదిక ద్వారా ఆయుష్ వైద్యులను, హాస్పిటల్స్‌ను క్లినిక్‌లను, వైద్య వృత్తిలో ఉన్న ఇతర నిపుణులను, ఫార్మసీలను, ల్యాబ్‌లను స్వస్తియన్‌లను ఏకీకృత వేదిక ద్వారా అనుసంధానిస్తుంది. ఇంటివద్దకే వైద్యం, ఆన్‌లైన్ ద్వారా వైద్యులను సంప్రదిం చటం, వైద్యులు వీడియో కన్సల్టేషన్ ద్వారా స్వస్తియన్లకు (రోగులకు) చికిత్స లను అందుబాటులోకి తేవడం లక్ష్యం. దేశంలోని ఏమూలకైనా కొరియర్ ద్వారా నేరుగా మందులు పంపించే వెసలుబాటు ఇలాంటి అనేక సౌకర్యాలతో సంప్రాదాయ ఆయుష్ వైద్యవెబ్ ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. డీఐ జెడ్‌బిఐ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ దాకవరపు సురేష్ మాట్లాడుతూ మా సంస్థ తమ సభ్యులకు ఒక సంవత్సరం పాటు పూర్తిగా ఉచితంగా సాఫ్టువేర్ పరిష్కారాలను అందించటం ద్వారా సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ పద్ధతలను శక్తివంతం చేస్తామన్నారు. మా సాంకేతికత ద్వారా శ్రమని తగ్గించి మెరుగైన వైద్యం అందించటానికి తోడ్పాటు అందిస్తామని చెప్పారు. నమ్మకాన్ని పెంపొందించడం సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తేవడం తమ లక్ష్యమని తెలియజేశారు. కార్యక్రమంలో డిఐ జడ్ బీఐ హెల్త్ వెల్నెస్ హెడ్ డా.రజిత యాదవ్ వీరబోయిని కో ఫౌండర్, డిజబీఐ నతురయి హెల్త్, వెల్నెస్ హాస్పిటల్ బెంగళూరు డాక్టర్ నాగేశ్వర రావు వీరబోయిని చైర్మన్ గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ అనంతపురము మరియు ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు.

గాయపడిన సీపీఐ కార్యకర్తకు పార్టీ చేయూత

విశాలాంధ్ర-శింగనమల : సీపీఐ పుట్లూరు మండల సమితి సభ్యులు దావీదు ఆగస్టు 26వ తేదీ తాడిపత్రిలో పని ముగించుకొని సాయంకాలం ఇంటికి వస్తున్న సందర్భంలో పుట్లూరు మండలం ఎంపీపీ, రాఘవరెడ్డి తోట వద్ద రెండు బైకుల ప్రమాదంలో సిపిఐ మండల కమిటీ సభ్యుడు దావీదు కుడి చెయ్యి, కుడికాలు విరిగింది. విరగిన ఎముకలను రాడ్ల సహకారంతో కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స చేశారు. అయితే గాయాలు సహకరించకపోవడంతో 20 రోజుల తర్వాత పూర్తి సర్జరీ చేస్తామని హాస్పిటల్ సిబ్బంది డిశ్చార్జ్ చేశారు.ఇంటికొచ్చిన దావీదుకు ఎంతో కొంత సహకారం చేయాలని సరుద్దేశంతో సిపిఐ పుట్లూరు మండల సమితి నిర్ణయించింది. పుట్లూరు మండల కార్యదర్శి డి పెద్దయ్య ఆధ్వర్యంలో మండల సమితి సభ్యులు రాజు,బాలు, పెద్దన్న, ఓబుళపతి,నడిపి నారాయణ, బి,బాలరాముడు, బాల కొండయ్య, వెంకట శివ, కలిసి 4, ప్యాకెట్లు, బియ్యం, 5 కేజిల గోధుమ పిండి, 5 కే,జిల వంటనూనె, కోడి గుడ్లు, బొరుగుల మూట, రెండు కేజీల ఉప్మా రవ్వ ఆ కుటుంబానికి అందించి ఆదుకున్నారు. గాయపడిన దావీదు ఆరోగ్యపరిస్థితులు అడిగి తెలుసుకొని మనోధైర్యం నింపారు.

క్యాన్సర్ బాధిత చిన్నారికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : పట్టణంలోని గరీబ్ నగర్ లో నివసిస్తున్న ప్రవీన్ కుమార్ ప్రైవేట్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. వీరిది నిరుపేద కుటుంబం ఇతనికి ఇద్దరు కుమార్తెలు. మొదటి కుమార్తె అనూజ్ఞ 3వ తరగతి చదువుతోంది. అనూజ్ఞ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ... ప్రస్తుతం బెంగళూరులో కిద్వై క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్సపొందుతుంది. నవీన్ కుమార్ తనకు ఆపరేషన్ చేయించే స్తోమత లేదని సహాయం అందించాలని గరీబ్ నగర్ వాసులతో కలిసి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించారు. ఈ మేరు ట్రస్ట్ సభ్యులు స్పందించి రూ. 50 వేలు చందా పోగుచేసుకొని ప్రవీన్ కుమార్ కుటుంబానికి అందించారు. అనూజ్ఞ తొందరగా కోలుకొని బడికి వెళ్ళాలని బద్దే నాయక్ ఆకాక్షించారు. సహాయం చేసిన బద్దే నాయక్ ట్రస్ట్ సభ్యులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ కోశాధికారి అబ్దుల్ వాహబ్, సభ్యులు సాయినాథ్, ఉపాధ్యాయులు లక్ష్మన్న, రామాంజినేయులు, వెంకటేష్, మహేష్ పాల్గొన్నారు.

బదిలీ అయినా .... రిటైర్డ్ అయిన సమాచార బోర్డుపై మారని పేర్లు

విశాలాంధ్ర- శెట్టూరు : సమాచార చట్టం కింద ఏదైనా సమాచారం పొందాలనుకున్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేసిన బోర్డులో పౌర సమాచార అధికారులు పేర్లున్న వరకు దరఖాస్తు చేసుకుంటే సమాచారం మీ చేతికి రావడం కష్టమే. బోర్డుపై పేర్లున్న అధికారులు ఇక్కడ నుంచి రిటైర్డ్, బదిలీ అయ్యి సంవత్సరాలు గడుస్తున్నా వారి పేర్లను మాత్రం అధికారులు తొలగించకుండా కొనసాగిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహాశీల్దార్ శంకరయ్య, ప్రజా సమాచార అధికారిగా ఉండేవారు. అదే విధంగా సహాయ ప్రజా సమాచార అధికారిగా డిప్యూటీ తహాశీల్దార్ మహేశ్వర్ రెడ్డి,ఉండేవారు.వీరి తర్వాత స్థానంలో ఇద్దరు తాసిల్దార్ ఫణి కుమార్, ఈశ్వర శెట్టి, పనిచేశారు వెళ్లారు. ఇప్పుడు తహాశీల్దార్ ఈశ్వరమ్మ,డిప్యూటీ తహాశీల్దార్ అనిల్ రెడ్డి ఉన్నారు. ఇందులో పేర్కొన్న అధికారులు విధులు నిర్వహిస్తున్న అందులో పేర్లు ఉన్న అధికారులు ఏనాడో రిటైర్డ్ అయి, బదిలీపై మరో చోట విధులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఈ బోర్డులో మాత్రం మార్పులు చోటుచేసుకోలేదు. బోర్డుపై పేర్లు గల అధికారులు ప్రస్తుతం పని చేస్తున్నారని భావించి తీరా అసలు విషయం తెలిసి ప్రజలు ఆగ్రహానికి అసహనానికి గురవు తున్నారు. అధికారులు నిత్యం దీన్ని చూస్తున్న మార్చాలన్న ఆలోచన రాకపోవడం శోచనీయం.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందించే ఆదుకోండి
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర-శింగనమల: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి పలు నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే బండారి శ్రావణి శ్రీ వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,నార్పల మండల కేంద్రంలో కొత్తగా బస్టాండ్ ఏర్పాటు చేయాలని,నార్పల, బుక్కరాయసముద్రం మండల కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని కోరారు. శింగనమల మండల కేంద్రంలోని బస్టాండ్ అభివృద్ధి చేయాలని, గండికోట - పుట్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా దాదాపు 35 వేల ఎకరాలకు సాగునీరు, పుట్లూరు మరియు యల్లనూరు మండలాల పరిధిలోని గ్రామ ప్రజలకు తాగునీరు అందుతుందని తెలిపారు. శింగనమల మండలం ఉల్లికల్లు, ఉల్లికంటపల్లి గ్రామాల వరద ముంపు బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.బుక్కరాయసముద్రం మండలంలోని అనంతసాగర్ కాలనీ, విజయనగర కాలనీ ప్రజలకు అనంతపురం నగరపాలక సంస్థ తరపున తాగునీటి సరఫరా సౌకర్యం కల్పించాలని కోరారు.బుక్కరాయసముద్రం మండలంలోని పలు కాలనీలలో నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాల్సిందిగా వినతి చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణ పరిహారం మంజూరు చేయాలని కోరారు. వినతి చేసిన సమస్యలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

8 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-తాడిపత్రి : తాడిపత్రి రూరల్ అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కె.ధరణి బాబు సిబ్బందితో కలిసి మండల పరిధిలోని చుక్కలూరు గ్రానైట్ ఫ్యాక్టరిల దగ్గర పేకాట ఆడుతున్న 08 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.31వేల నగదు, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100కు గాని, తాడిపత్రి రూరల్ పోలీసులకు తెలపాలని ప్రజలకు తెలియజేశారు.

దసరా పండుగ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వెలుగు మహిళా మార్ట్‌లో దసరా పండుగను పురస్కరించు కుని 11 రకాల వస్తువులతో కిట్ ఏర్పాటు చేయడమైనది. ఇందులో గోధుమపిండి కంది బేడలు సెనగ బేడలు బెలయ ఒక్కొక్కటి కేజీ చొప్పున ఓలిగరవ్వ మైదాపిండి యాలకులు, అప్పడాలు, పామాయిల్, రసం పొడి, ఓలిగా పేపర్ అన్నీ కలిపి ఒక కిట్ ఏర్పాటు చేసి 500 రూపాయలకి ఇస్తున్నట్లు వెలుగు డీపీఎం గంగాధర్, ఏపీఎం తిప్పక్కలు తెలిపారు. వీవోఏల కోరినట్లుగా కిట్లను మహిళా మార్ట్ ద్వారా ఏర్పాటు చేసిన ఆటోలో పంపుతున్నామని చెప్పారు.

మురుగు నీటిలో నడవాల్సిందే!

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో బీసీ కాలనీ ప్రజలు ఎటు వెళ్లాలన్నా.. బురద నీటిలో అడుగు వేయాల్సిందే. ఇటీవల వర్షాలు కురవడంతో దారుల్లో నీరు నిలిచింది. నీటిలో నుండి ఇళ్లలోకి వెళ్లే దుస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటిలో దోమల ఉద్ధృతి పెరిగిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లు గడిచినా కాలనీలో సీసీ దారులు లేకపోవడంతో బురదతోనే నిత్యం ఇబ్బందులు పడుతున్నామని. నెలలుగా సమస్య పట్టి పీడిస్తున్నది. తక్షణమే అధికారులు కలగజేసుకొని మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుని సీసీ దారులు వేయించాలని కోరుతున్నారు .

గంధం అశోక్ కుమార్‌కు డీఎస్సీలో మూడు ఉద్యోగాలు
ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా సర్టిఫికెట్

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని మరూరు చెర్లోపల్లి గ్రామానికి చెందిన గంధం రామాంజనేయులు కుమారుడు గంధం అశోక్ కుమార్ ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీలో మూడు ఉద్యోగాలు సాధించి గుర్తింపు తెచ్చుకున్నాడు. జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో 2వ ర్యాంక్, జోన్-4లో (పి.జి.టి) పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ 9వ ర్యాంక్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ ఉద్యోగంలో 33వ ర్యాంక్ సాధించి మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన మెగా డీఎస్సీ కార్యక్రమంలో అపాయింట్ మెంట్ ఆర్డర్స్ ను అందుకున్నారు. ఈయన కడపలోని యోగి వేమన యూనివర్సిటీలో తెలుగులో బాల సాహిత్యంపై ప్రస్తుతం పిహెచ్‌డీ చేస్తూనే ఉద్యోగాలు సాధించాడు. ఈ నేపథ్యంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. రైతు కుటుంబంలో పుట్టిన అశోక్ కుమార్ మూడు ఉద్యోగాలు సాధించడం హర్షనీయమని ఎమ్మెల్యే, చెర్లోపల్లి గ్రామస్తులు అభినందించారు.

సీబీఐతో విచారణ జరిపించాలి

విశాలాంధ్ర- రాయదుర్గం: ఇనుప ఖనిజంపై సిబిఐ విచారణ జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు విచారణ కోరడం చాలా సంతోషకర విషయం అన్నారు.ఈ విచారణ సిబిఐ తో జరిగితే నిష్పక్షపాతంగా ఉంటుందన్నారు. విచారణ 2019 నుండి 2025 వరకు జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి శిక్ష వేసి చర్యలు చేపట్టే విధంగా చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంకె కొల్లాయప్ప జిల్లా నాయకులు జిల్లా జిలాన్ భాష, మల్లికార్జున పాల్గొన్నారు.

భవాని దేవి అలంకారంలో పెద్దమ్మతల్లి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు ఆదివారం భవాని దేవి అలంకారంలో శ్రీ పెద్దమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి హోమాలు, ఖడ్గమాల పారాయణం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించింది. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

విద్యుత్ ప్రమాదంలో విద్యుత్ లైన్‌మన్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ కె.వి ఉపకేంద్రం ఆపరేటర్ నిర్లక్ష్యం వల్ల బొమ్మనహాల్ గ్రేడ్ 2 జూనియర్ లైన్మెన్ విద్యుత్ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చేరారు. బొమ్మనహాల్‌కు చెందిన కొల్లి వెంకటేశులు, గోవిందు అనే రైతులకు సంబంధించిన విద్యుత్ నియంత్రికకు హెచ్‌జి ఫీజులు పోయి విద్యుత్ సరఫరా అయిపోయిందని విద్యుత్ సరఫరాను మెరుగు పరచాలని జూనియర్ లైన్మెన్‌కు విన్నవించారు దీంతో ఆదివారం ఉదయం లైన్మెన్ రామాంజనేయులు విద్యుత్ నియంత్రిక వద్దకు వెళ్లి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసి ఎల్సి ఇవ్వాలని కోరారు. ఎల్సి ఇచ్చిన తర్వాత విద్యుత్ నియంత్రక ఎక్కి ఫీజు వేసిన తర్వాత అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ తీగలపై పడి లైన్‌మన్ తీవ్రగా గాయపడ్డాడు. పక్కనే ఉన్న రైతులు వెంటనే సబ్‌స్టేషనుకు ఫోన్ చేశారు వెంటనే సరఫరా ఆపివేయడంతో ప్రాణాపాయ స్థితిలో నుంచి బయటపడ్డారు అత్యవసర వాహనంలో వెంటనే బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు 24 గంటల వరకు తాము ఏమి చెప్పలేమని చెప్పారు, ప్రమాద సంఘటనకు ఆపరేటర్ నిర్లక్ష్యమే కారణమని లైన్‌మన్ బంధువులు ఆరోపించారు సంబంధిత అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు రాయదుర్గం విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాసులు నాయుడు ఏఈ లక్ష్మిరెడ్డి సంఘటన పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర-కణేకల్లు: దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి స్వామివారికి కుంకుమార్చనలు, తులసి దళాలతో పూజలు నిర్వహించారు. అమ్మవారిని అయ్యగారిని పట్టు వస్త్రాలతో విశేష పుష్పాలంకరణ చేశారు, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003- 2004 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి పాఠశాల హెడ్మాస్టర్,నబి రసూల్, అలనాటి ఉపాధ్యాయులు సౌభాగ్యమ్మ, శ్రీనివాసులు, చలమయ్య నాయుడు, అలివేలమ్మ,శివ శంకర్, రామాంజనేయులు తదితర ఉపాధ్యాయులకు శాలువాలు, పూలహారాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అందరూ ఒక చోట కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. ఇటీవల అరవకూరు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థుల తోటి మిత్రుడు శివరాజ్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబానికి రూ.20వే, కమ్మూరు గ్రామానికి చెందిన తోటి విద్యార్థి అనిత భర్త చనిపోవడంతో ఆమెకు 20వేల ఆర్థిక సహాయం అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు, ఈకార్యక్రమంలో అప్పటి పాఠశాల హెడ్మాస్టర్, నబి రసూల్, ఉపాధ్యాయులు, సౌభాగ్యమ్మ శ్రీనివాసులు, చలమయ్య నాయుడు, అలివేలమ్మ శివ శంకర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా చరిత్రకారుల జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణయిఎం ఆదివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో గుర్రం జాషువా జయంతి, భగత్ సింగ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. గుర్రం జాషువా, భగత్ సింగ్ చిత్ర పటాలకు సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు.జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ గుర్రం జాషువా తండ్రి శ్రీ.కృష్ణుడు యాదవ కులం, తల్లి మాదిగ.వారి తండ్రి మతం మారి ఫాస్టర్‌గా పని చేశారన్నారు. మతం మారాడని హిందువులు వీరిని దూరం పెడితే క్రైస్తవుడై ఉండి, హిందూ మత సంబంధం రచనలు చేస్తుండాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను ఈసడించు కున్నారు. భగత్‌సింగ్ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పిం చాడన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు, షైక్షా వలి,నారాయణరెడ్డి, గోవిందప్ప, నారాయణ శెట్టి పాల్గొన్నారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com కర్నూలు, సోమవారం 29, సెప్టెంబరు 2025

విద్యతోనే కురుబల ఉన్నతి సాధ్యం..

అమరావతిలో భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు కృషి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర బీసీ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు. అమరావతిలో భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. మంగళగిరిలో ఆర్ ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కురుబ, కురువ, కురుమ సామాజిక వర్గీయుల రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ప్రసంగించారు. కురుబ, కురుమ, కురువ సామాజిక వర్గీయులంతా ఒక్కటేనని, వారంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు. కురుబ, కురుమ, కురువ పేద విద్యార్థులకు తాను వ్యక్తిగతంగా ఎల్లవేళలా సాయమందిస్తానని తెలిపారు.

అమరావతిలో భక్త కనకదాస కాంస్య విగ్రహం ఏర్పాటు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ఇదే విషయమై సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటుపైనా సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. వచ్చే నెల 5 తేదీన తిరుపతిలో భక్త కనకదాస కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నామని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతోనే కురుబలకు ఎంతో మేలు కలుగుతోందని తెలిపారు. కురుబల రాజకీయ, ఆర్థిక, సామాజిక ఉన్నతికి ఆయన ఎంతగానో వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. కురుబలకు చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు ఎంపీలుగానూ, తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా సేవచేస్తున్నట్లు తెలిపారు.

భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం..

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని ఎంజీఎం స్కూల్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి సిపిఐ, ఏఐవైఎఫ్, ఏఐటియుసి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులోనే తన ప్రాణాన్ని గడ్డి పోచల్లా భావించి దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్ నేటి యువతీ యువకులకు ఎంతో ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధన కోసం యువత పని చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జననం 28-09-1907 తేదీన అమరత్వం మార్చి 23-1931వ సంవత్సరంలో దేశం కోసం ఉరికంబాన్ని సైతం ఎగతాళి చేసి ఒక భగత్ సింగ్ చనిపోతే వేలాదిమంది భగత్ సింగ్లు పుడతారని నినదించి నిప్పు రవ్వల పై నిద్రిస్తాం, దేశానికి సంపూర్ణ స్వాతంత్రం సాధిస్తాం అంటూ పెద్ద ఎత్తున బ్రిటిష్ పాలకులు పై పోరాడాడు. పంజాబ్లోని జలియన్వాలాబాగ్ సంఘటన చూసి చలించిపోయి మరియు సైమన్ కమిషన్ గో బ్యాక్ అంటూ నినదించి పోరాడిన లాలాజపతిరాయ్‌ని బ్రిటిష్ పోలీసులు లాఠీచార్జ్ చేసి గాయపరిచి ఆ తర్వాత ఆయన మరణం తర్వాత భగత్‌సింగ్ దేశంలో భారతీయులపై జరుగుతున్న దుర్మార్గా లను బ్రిటిష్ అణిచివేతలను ఎదురొడ్డి పోరాడిన నాయకుడే భగత్ సింగ్ అని కొనియాడారు. ఆయన ఆశయాల కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో యూనియన్ తాలుకా అధ్యక్షులు సమివుల్లా, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు జిలాన్, కార్యదర్శి ఫైరోజ్, ఏఐటియుసి తాలూకా ఉపాధ్యక్షుడు సిద్ధగిరి సురేష్, సహాయ కార్యదర్శి అన్సార్, జియా, సిపిఐ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, చాంద్‌బాషా, నాగేంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి ఘన సన్మానం

విశాలాంధ్ర-కొత్తచెరువు: శాసనసభ సమావేశాల్లో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రశ్నోత్తరాల సమయంలో పలు అంశాలను గురించి ప్రస్తావించిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డిని, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిని రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం సన్మానించింది. గ్రంథాలయాలు మనుగడ సాగించడం కష్టతరమైన సందర్భంలో మీలాంటి వారు శాసనసభలో మాట్లాడటం ఆనందం కలిగిందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు ముఖ్యంగా గ్రంథాలయ పన్నులు సకాలంలో కడితే సమస్యలు ఉండవని అలాగే ఉద్యోగులకు 010 పద్దు నుండి జీతాలు ప్రభుత్వం చెల్లించినట్లైతే పంచాయితీలు, మున్సిపాలిటీల నుండి వచ్చే సేస్సు ద్వారా గ్రంథాలయాలు అభివృద్ధి సాధ్యమైతుందని ఆదిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొనే విదంగా తమవంతు ప్రయత్నాలు చేయాలని ఉద్యోగ సంఘం నాయకులు శాసన సభ్యులకు తెలిపారు అదేవిధంగా పాఠకులకు అనువైన సమయపాలన విషయంలో ప్రభుత్వం చొరవచ్చుపాలని కోరారు ఇందుకు స్పందించిన శాసన సభ్యులు కచ్చితంగా మీరు ప్రస్తావించిన అంశాలను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు తెలియజేస్తామని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల పైన,తెలుగు భాషాభివృద్ధి పైన నాకున్న అభిమానంతో కచ్చితంగా గ్రంథయాలకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం, కమ్మన్న, ప్రతాపరెడ్డి, శ్రీనివాసులు, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, బొజ్జేనాయక్, గోవిందు, ఖాజా మొద్దిన్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు రక్షణ కవచం - మోదీ పథకాలు

- మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జననం నుండి నేటి వరకు ఆయన జీవన ప్రయాణాన్ని ప్రతిబింబించే అరుదైన చిత్రాలు, అలాగే ఆయన నాయకత్వంలో అమలు చేయబడిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రదర్శనను ధర్మవరం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ - మన దేశ ప్రగతికి, పేదల సంక్షేమానికి, రైతుల అభ్యున్నతికి, మహిళల సాధికారతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేసిన పథకాలు చరిత్రాత్మకమైనవి అని తెలిపారు. ప్రధానమంత్రి జనధన్ యోజన ద్వారా పేదలకు బ్యాంక్ ఖాతాలు, ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఆర్థిక సాయం, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా శుభ్రత - ఇవన్నీ దేశవ్యాప్తంగా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయి అని అన్నారు. అలాగే- నరేంద్ర మోదీ సాధారణ కుటుంబంలో పుట్టి, దేశ అత్యున్నత పదవికి చేరిన ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు.జీవన త్యాగం, కష్టపడే ధోరణి, ప్రజల పట్ల ఉన్న అంకితభావం మనందరికీ ఆదర్శప్రాయం. పేదల కష్టాలు తీర్చేందుకు, సామాన్యుడి జీవితములో వెలుగులు నింపేందుకు ప్రధానమంత్రి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, శారదమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఒక్కలిగులను ఓబీసీ జాబితాలో చేర్చాలి..

- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు
- ధన్యవాదాలు తెలిపిన వక్కలిగా కులస్తులు

విశాలాంధ్ర-అగళి : మడకశిర నియోజక వర్గంలో ఒక్కలిగా లింగాయత్, సాదర కులస్తులు 80 వేల కుటుంబాలు ఉన్నాయని వారిని ఓబీసీ జాబితాలకు చేర్చాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శనివారం జరిగిన అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల మండల వక్కలిగా కులస్తులు వర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉండడం కేంద్రంలో ఓసి జాబితాలో ఉండడంతో కేంద్ర డిఫెన్స్,విద్య, ఉద్యోగ, అవకాశాలు కోల్పోతున్నా రని కావున ఓబీసీ జాబితాలోకి చేర్చడానికి స్పీకర్ కేంద్ర బీసీ కమిషనర్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కి నివేదించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభ్యర్థించిన విషయం తెలిసిందే, నియోజకవర్గంలోని వక్కాలిగులకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు బసవరాజు, నరసింహప్ప, సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజు, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన 5వ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు

ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి - డీఎస్పీ మహేష్

విశాలాంధ్ర-హిందూపురం : ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని, తల్లిదండ్రులతో పాటు పుట్టిన ఊరికి మంచి పేరును తీసుకురావాలని డీఎస్పీ మహేష్ ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ 5వ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కుస్తీ పోటీలు ఆదివారం ముగిసాయి. ముఖ్యఅతిథిగా హిందూపురం డీఎస్పీ మహేష్, రూరల్ అప్గ్రేడ్ సీఐ ఆంజనేయులు, టూటౌన్ సిఐ అబ్దుల్ కరీం పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన యువతీ యువకులకు డీఎస్పి మహేష్, సిఐ ఆంజనేయులు గోల్డ్ మెడల్, ట్రోఫీలు అందజేశారు. కొంతమందికి ప్రైజ్ మనీ అందజేశారు. డిఎస్పి మాట్లాడుతూ, కుస్తీ పోటీలు శారీరక, మానసిక బలాన్ని పెంపొందించడానికి, క్రమశిక్షణను అలవరచడానికి, శరీర నియంత్రణను మెరుగుపరచడానికి ఉపయోగపడతా యని, ఈ క్రీడలో పాల్గొనడం ద్వారా క్రీడాకారులు భయాలను అధిగమించి, లక్ష్యాలను సాధించగలరని అన్నారు. రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు హిందూ పురంలో నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థుల జాతీయస్థాయిలో కూడా విజయాన్ని సాధించాలని కోరారు. రెండు రోజులు పాటు జరిగిన ఈ కుస్తీ పోటీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 106 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 60 మ్యాచ్లు జరగగా 36 మంది విజేతలుగా నిలబడ్డారు. వీరు త్వరలో అయోధ్యలో జరిగే జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, సాయి సుమతి, సాయిలత, సురేందర్ రెడ్డి, పూలుకుంట సర్పంచ్ మంజునాథ్, సుమో సిన, శివ కుమార్, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి నితిన్ మృతి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లింగిశెట్టి పాలెంలో గల ఓబులేసు కుమారుడు నితిన్(12) అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కళాజ్యోతి సర్కిల్లో శనివారం ఉదయం నితిన్ ద్విచక్ర వాహనంలో లిఫ్టు తీసుకొని కళాజ్యోతి సర్కిల్ కి రాగా, అనుకోకుండా మరో టూవీలర్ ఢీకొనగా, సీటు వెనకాల ఉన్న నితిన్ హఠాత్తుగా నేల కిందకు పడ్డాడు. స్థానికులు హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలోని వైద్యులు వైద్య చికిత్సలు అందించారు. కానీ తీవ్రంగా వాంతులు రావడంతో, అప్పటికే అపస్మార్క స్థితిలో ఉన్నారని వైద్యులు తెలిపారు. సోషల్ మీడియాలో నితిన్ ఫోటో రావడంతో, అబ్బాయి చిన్నాన్న గుర్తుపట్టి, వారి తాతకు సమాచారం అందించడంతో, తాతతో పాటు నితిన్ మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు మృతి చెందడం జరిగిందని అక్కడి వైద్యులు తెలిపారు. తదుపరి వన్ టౌన్ పోలీసులు పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. నితిన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు.

భారతీయ సాంప్రదాయాలను గౌరవించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించినప్పుడే చక్కటి మనశ్శాంతి లభిస్తుందని శ్రీ గీతా భక్తమండలి సభ్యుడు దేవతా వెంకట నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాజ్యోతిలో కళాజ్యోతి వారి సౌజన్యంతో శ్రీ వాల్మీకి రామాయణం క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాజ్యోతి గౌరవ సలహాదారుడు సింగనమల రామకృష్ణ, పిన్ను రామకృష్ణ ప్రసాద్, కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. క్విజ్ పోటీలకు న్యాయమూర్తులుగా దేవతా కృష్ణమూర్తి దేవత వెంకట నాగరాజు వ్యవహరించారు. ఈ పోటీలకు 80 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. వాల్మీకి రామాయణం క్విజ్ పోటీలలో 9 ప్రశ్నలకు సమాధానాలు ఎవ్వరూ చెప్పలేకపోయారు. తదుపరి 8 ప్రశ్నలు ఏడు ప్రశ్నలు ఆరు ప్రశ్నలు ఐదు ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం జరిగింది. ప్రతి ప్రశ్నకు ఒక నిమిషం సమాధానముకు సమయం ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాల్గొన్న 80 మందికి బహుమతులను ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో కే. సాయి వాసవి, మధుర మీనాక్షి, షేక్ యాక్సిన, హేమంత్, ఖ్యాతి శ్రీవాణి లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినం దుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నక్కల వెంకటేశులు, రంగస్వామి, పోష నాగరాజు, బద్దెల రమణ, సోమశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంచిన సీఐ

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం వన్ టౌన్ సీఐ పేరం నాగేంద్ర ప్రసాద్ తన తల్లి కీ. శే. పేరం స్వర్ణ కుమారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లోని వారికి తల్లి స్వర్ణ కుమారి పేరుతో చీరలు అందజేశారు.అనంతరం సీఐ మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్థం అన్నదానం వస్త్ర దానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. వృద్ధులకు, అనాథ ఆశ్రమంలోని వారికి ఆయన అన్నదానం చేశారు. ఆశ్రమం ఫౌండర్ సీనియర్ జర్నలిస్ట్ ఎల్.పి.చంద్ర, వన్ టౌన్ సిఐ తల్లి స్వర్ణ కుమారికు ఘనంగా నివాళులు అర్పించారు. దాత ధర్మవరం సీఐ నాగేంద్ర ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ధర్మవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర కళాశాల కబడ్డీ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణానికి చెందిన కె.మణిదీప్ అంతర కళాశాల పోటీలకు ఎంపికైనట్లు కబడ్డీ కోచ్ పృథ్వీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల నందు మూడో సంవత్సరం చదువుతున్న మణిదీప్, ఈనెల 25న అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైందన్నారు. ఈ ఎంపిక ఐన క్రీడాకారుడిని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ఆర్డిటి ఏటీఎల్.శ్రీనివాసులు, కోచ్‌లు అనిల్, రాజశేఖర్, పృథ్వీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

వివిధ అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర-ధర్మవరం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా 7వ రోజు పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారు శ్రీకృష్ణ అలంకరణలో దర్శనమిచ్చారు. దాతలుగా జగ్గా వంశీయుల కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు, భక్తులు పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ఈవో వెంకటేశులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు సుదర్శనాచార్యులు విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ సభ్యులు,వాలంటీర్లు మహిళా మండలి పాల్గొన్నారు. పుట్టపర్తి రోడ్డులో గల త్రిపుర సుందరీ దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు మహాచండీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు అన్ని ఏర్పాట్లను విజయవంతంగా కొనసాగించారు. గాంధీనగర్‌లో చౌడేశ్వరి దేవి అమ్మవారు మధుర మీనాక్షిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. రామ్‌నగర్లో గల శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారు పార్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

నేడు మంత్రి సవిత పర్యటన ..



విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సోమవారం ఉదయం 11 గంటలకు పెనుకొండ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొంటారని డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై ప్రభావతి తెలిపారు, కొంతసేపు పార్టీ కార్యకర్తలతో మంత్రి మమైకమై ప్రజా సమస్యలు వింటారని తెలిపారు, అలాగే మధ్యాహ్నం 3 గంటలకు పరిగి మండలంలోని ఊటుకూరు గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రూ. 1.94 లక్షలతో నిర్మించతలపెట్టిన దానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని, పెనుకొండ మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శాంతినగర్‌లో గల దేరంగుల సరస్వతి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. కుటుంబ సభ్యులు, టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. దేరంగుల సరస్వతి కూలి పనులు చేసుకుంటూ పిల్లలను పోషిస్తూ చదివిస్తూ ఉండేదని తెలిపారు. ఇంట్లో దినచర్యలో భాగంగా తన ఇంటి పనులు చేసుకుంటూ కరెంటు మోటారును పక్కకు జరిపే సమయంలో అనుకోకుండా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన కుటుంబ సభ్యులు ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలు భర్త రాజశేఖర్ మూడు సంవత్సరాల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. అనంతరం తల్లి దేరంగుల సరస్వతి విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో ఆ కుటుంబం దుక్క సాగరంలో మునిగిపోయింది. మృతురాలికి జ్యోతి ఈశ్వర్ నిఖిల్ అనే కుమారులు ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో పిల్లలు అనాథలు అయ్యారని స్థానికులు తెలిపారు. ప్రభుత్వమే పిల్లలను చదివించాలని కోరుతున్నారు.

కులవివక్షపై పోరాడిన గుర్రం జాషువా

విశాలాంధ్ర-పెనుకొండ : పట్టణంలోని రహదారులు భవనాలు అతిథి గృహంలో ఆదివారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, శివ రామకృష్ణ మాట్లాడుతూ కుల వివక్షత లేని సమాజం కోసం, అణగారిన వర్గాల గళాన్ని కవిత్వంగా మలిచి తుది శ్వాస వరకు పోరాడిన మహనీయుడు గుర్రం జాషువా సేవలను కొనియాడారు, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అందరూ నివాళులర్పించారు. కార్యక్రమంలో రవికుమార్, నాగరాజు, ఆంధ్ర్యూస్, ఆనంద్, నరేష్, శశికుమార్, ఈశ్వర ఆంజనేయులు, రామకృష్ణ, శివ, ప్రవీణ్కన్నాయక్, నరసింలు, తీర్పత్తయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1985 -86 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుని వారు స్థిరపడిన విధానం భార్య పిల్లలు, కుటుంబ వ్యవహారాలు ఉద్యోగ వ్యాపార వ్యవహారాల గురించి కుశల ప్రశ్నలువేసుకుని ఆనందంగా గడిపారు. చదువుకున్న పాఠశాలకు గుర్తుగా ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయులు రాఘువయ్యను పిలిచి పాఠశాలకు మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ప్రత్యేక అలంకరణతో కొల్లాపూరి మహాలక్ష్మి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని చారిత్రాత్మక ఆధ్యాత్మిక ప్రదేశమైన రత్నగిరి గ్రామంలో వెలిసిన శ్రీ కాళికాంబ కమటేశ్వర స్వామితో పాటు శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక అలంకరణతో ఆదివారం ఏడవ రోజు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేక వస్త్రాభరణాలతో అలంకరించి వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు.భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ అభివృద్ధి కమిటీ ట్రస్ట్ అర్చకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

మొక్కలతో పెండ్లి పిలుపు..

విశాలాంధ్ర-కొత్తచెరువు: దేశంలోనే రెండవ కరువు జిల్లాలో పెళ్లంటే పత్రిక లేకుండా మొక్కలతో ఆహ్వానం పలుకుతున్నాడు.. ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు. ఇతనికి చెట్లన్నా పచ్చదనమన్నా ప్రాణం. ఉమ్మడి జిల్లాలలో ప్రతిరోజు వేల చెట్లను అక్రమంగా నరకకుండా కాపాడుతూ ఉంటాడు. ప్రతి పాఠశాలకు, కళాశాలకు, యూనివర్సిటీలకు వెళ్లి విద్యార్థులందరికీ చెట్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉంటాడు, అదే బాటలో వినూత్నంగా తన కూతురు వివాహానికి వెడ్డింగ్ కార్డ్ పంచకుండా మొక్కలకు ట్యాగ్ వేసి ఆహ్వానం చేస్తున్నారు. గిఫ్ట్‌ల రూపంలో అందరికీ వేల సంఖ్యలో పండ్లమొక్కలను అందజేయనున్నారు ఇలా జిల్లాలో 5000 మంది చేస్తే కోటి మొక్కలు పైగా పెరుగుతాయి ప్రతి సంవత్సరం ఇలా చేస్తూ పోతే జిల్లా కరువు నుండి విముక్తి చెందుతుందని తెలియజేశారు

రెవెన్యూ సహాయకుల సంఘం ఏర్పాటు



విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో ఆదివారం రెవిన్యూ సహాయకుల సంఘం ఏర్పాటు చేశారు, ఆ కార్యాలయంలో 29 మంది సహాయకులు ఉండగా అందులో అధ్యక్షులుగా చిన్న పాపన్న, ఉపాధ్యక్షులుగా నాగభూషణ, నాగప్ప, కోశాధికారులుగా లక్ష్మీనారాయణ, రఘునాథులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన వారు మాట్లాడుతూ మా వంతు సంఘానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

మామిడి రైతుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి

విశాలాంధ్ర-అగళి : మామిడి రైతుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లుతానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ సమావేశం ఆదివారం తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పాల్గొన్నారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల నుండి ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్‌స్వామి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మామిడి పంటను రైతులకు కిలోకు 4 రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, 8 రూపాయల కంపెనీలు చెల్లించాలని ఒప్పందం చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం కంపెనీలు రైతులకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కంపెనీలు రైతులకు రావలసిన డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం తగినంత సరఫరా చేయడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాయలసీమలో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు పి.సురేందర్ రెడ్డి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఇంచార్జ్, ఎస్.చంద్రశేఖర్ చింతా శరత్ కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అనిత రాయలసీమ జిల్లాల జిల్లా అధ్యక్షులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్‌బాబు పాల్గొన్నారు.

కుస్తీ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన లావణ్య



విశాలాంధ్ర-అమడగూరు: రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన మంజుల, లక్ష్మీనర సింహప్ప దంపతుల కుమార్తె లావణ్య కుమారి సీనియర్ రెస్లింగ్ పోటీలో గోల్డ్ మెడల్, జిబిలో సిల్వర్ మెడల్ సాధించగా, రోజి మధు సూదన్ దంపతుల కుమార్తెలు వందన, బేబీహేన జూనియర్ రెజ్లింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరు ముగ్గురు ఒకే కుటుంబం కావడం విశేషం. గోల్డ్, సిల్వర్, బ్రంజ్ మెడల్ సాధించడంపై తల్లితండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 29, సెప్టెంబర్ 2025

రోగుల రద్దీ.. సిబ్బంది కొరత

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి నందు గత కొన్ని రోజుల నుండి రోగం బారిన పడిన మనుషులు ప్రభుత్వ ఆసుపత్రికి క్యూ కట్టారు. ఆస్పత్రి చిన్నది కావడంతో రోగులు బయట వరకు నిలబడాలన్న పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వలన డాక్టర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాదిలో ప్రభుత్వాసుపత్రికి రావాలంటేనే ప్రజలు భయపడేవారు డాక్టర్ ఎవరు అందుబాటులో ఉండేవారు కాదు. ఈ ఏడాది డాక్టర్స్ అందుబాటులో ఉన్నందువల్ల ప్రభుత్వాసుపత్రికి ప్రతిరోజు రోగుల సంఖ్య పెరుగుతున్నది, ప్రజలు చిన్నపిల్లలు ప్రతి ఒక్కరికి తలనొప్పి జ్వరము జలుబు కాళ్ళు నొప్పులతో ప్రతిరోజు వందల్లో రోగులు హాస్పిటల్‌కి వస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వందలకొద్దీ రోగులు తరచూ వస్తున్నారు,ఉదయం నుంచి రాత్రి వరకు ఈ ప్రభుత్వాసుపత్రి నందు రోగులు తగ్గట్టుగా స్టాఫ్ లేదు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండడం వలన ప్రభుత్వ ఆసుపత్రి పై రోగులకు ప్రజలకు నమ్మకం ఏర్పడింది... ఇదే విషయం డాక్టర్ షరీఫ్ నీ అడుగగా . సీజనల్ రోగాల వలన గత పది రోజుల నుండి రోగుల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు, ఆసుపత్రి నందు రోగుల తగ్గట్టుగా స్టాఫ్ లేనందున చాలా ఇబ్బందికరంగా అవుతున్నదని,ఒక డాక్టర్ తక్కువగా ఉన్నారు,ఒక హెడ్ నర్స లేరు,ఇద్దరు స్టాఫ్ నర్సులు కూడా లేరు,ముఖ్యంగా చిన్నపిల్లల డాక్టర్ అసలే లేరు, మొత్తంగా 50 శాతం సిబ్బంది తోనే వైద్యం ప్రజలకు అందిస్తూ ఆసుపత్రిని నడుపుతున్నామని అన్నారు, ఇదిగాక భవనం కూడా చాలా చిన్నది కావడంతో రోగులకు కూర్చోవడానికి నిలబడడానికి వీలులేని పరిస్థితిగా తయారైందని అలాగే ఉన్న సిబ్బందితోనే అందరూ కలిసి వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ షరీఫ్ తెలిపారు, ఇకనైనా జిల్లా అధికారులు ఇది గమనించి కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయి డాక్టర్లను, స్టాఫ్ నర్సుల సిబ్బందిని నియమించి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సంపూర్ణ వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఎంతైనా ఉన్నదని ప్రజలు చెబుతున్నారు.

డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఉరవకొండ: వైఎస్సార్సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని వైఎస్సార్సీపీ ఉరవకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు.ఆదివారం వైసీపీ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి పార్టీ డిజిటల్ బుక్ యాప్ (డిజిటల్ బుక్)ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణుల కోసం ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ గురించి విశ్వేశ్వర రెడ్డి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ను వైఎస్ జగన్ లాంచ్ చేశారని రెడ్బుక్ పేరుతో దాడులు, దౌర్జన్యాలు చేసేవారి పేర్లు అందులో నమోదు చేసే వీలుందని తెలిపారు. రెడ్బుక్ బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని అందులో పేర్కొనవచ్చని అధికారంలోకి వచ్చాక ఈ ఫిర్యాదులన్నింటిపై కచ్చితంగా విచారణ ఉంటుందని అన్యాయం చేసిన వారు ఎక్కడున్న సరే.. తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. చంద్రబాబు, తనయుడు నారా లోకేష్ రెడ్ బుక్ పేరుతో చేస్తున్న ప్రతీకార రాజకీయాలపై ఆయన తీవ్ర ఆగహం వ్యక్తం చేశారు.ఎవరైనా అన్యాయాలపై గొంతు విప్పితే వారిని అణచివేయాలని చూస్తున్నారని చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తప్పుడు కేసులు పెడుతున్నారని తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు వాంగ్మూలాలు సృష్టిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలు ఎవరు కూడా భయపడకుండా జరిగిన అన్యాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవతా సంస్థకు సహకరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మానవతా సంస్థ ద్వారా ప్రజలకు మరింత సేవలు అందించేలా అందరూ తమ సహాయ సహకారాలు అందించినప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని సంస్థ అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, కార్యదర్శి సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి సల్లా చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని త్రిలింగేశ్వర ఆలయం పేట బసవన్నకట్ట వీధి నందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా కుటుంబ సభ్యులు అధికంగా పాల్గొనడం విశేషం. తదుపరి పట్టణంలో మానవతా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు వివరించారు. తదుపరి రిటైర్డ్ ఉపాధ్యాయులు శేఖర్ను సంస్థ తరఫున ఘనంగా సన్మానించారు. మానవతా సంస్థలు మరింత విస్తృత పరిచేందుకు అందరూ కృషి చేస్తూ తమ సహాయ సహకారాలను అందించాలని కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో జింక చిన్నప్ప, గాజుల సోమేశ్వర్ రెడ్డి, మనోహర్ గుప్తా, రవికుమార్, పళ్లెం జనార్దన్, సభ్యులు జనార్ధన్, నాగేష్, ఉపాధ్యాయులు, ఇంకనూ 50మంది వరకు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణములోని పలు దేవాలయాలలో అమ్మవారు ఆయా రోజులవారీగా భక్తాదులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఏడవ రోజు శ్రీనివాస నగర్ లోగల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు సూర్యప్రభ వాహన అవతరణలో దర్శనమిచ్చారు. తొగట వీధిలోని శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో రాజరాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. తదుపరి పట్టణంలోని అనంతరం కెపిటి వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని మార్కెట్ వీధిలో గల భద్రావతి భావన రుషింద్రుల స్వామి ఆలయంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని యాదవ వీధిలో గల గాయత్రీ దేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణేశ్వరీ దేవి అలంకారణములో దర్శనమిచ్చారు. భక్తాదులతో ఆలయాలు మారుమోగాయి.

భక్తాదులతో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణములోని పలు దేవాలయాలలో అమ్మవారు ఆయా రోజులవారీగా భక్తాదులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పట్టణంలోని సాలే వీధిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు మధుర మీనాక్షి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అదేవిధంగా సాలే వీధిలోని అంబాభవాని దేవాలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. తదుపరి పట్టణంలోని పుట్లమ్మ గుడిలో రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. శివానగర్, కేశవ్ నగర్‌లోని విజయ చౌడేశ్వరి లలితా దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో చౌడేశ్వరి దేవి అమ్మవారు కాత్యాయనీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. శివాపట్టణంలోని శివానగర్లో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు.ఆలయాలు భక్తాదులతో కిట కిటలాడాయి. పట్టణంలోని ఆలయములలో పోలీసులు కూడా బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమ్మవారి దర్శనం.. దివ్య మంగళకరం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం దేవి శరన్నవ రాత్రులు ఏడో రోజు వెన్నతో అలంక రించిన వాసవి కన్యకా పరమేశ్వరి మాత భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించి అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నుండి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులుగా మళ్లీ లోకేష్ ఎన్నిక

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం అనంతపురం నగరం యాపిల్ గార్డెన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగినటువంటి సిఐటియు 11వ జిల్లా మహాసభలో ఆదివారం డి.హిరేహాల్ మండలం సిఐటియు కార్యదర్శి ఎన్.లోకేష్‌ను జిల్లా కమిటీ సభ్యులుగా రెండవసారి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్. లోకేష్ మాట్లాడుతూ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నర్సింగరావుకి, జిల్లా అధ్యక్ష కార్యదర్శి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో హీరే హాల్ మండలంలో కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులు శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు.

చండీ దేవి అలంకారంలో శ్రీ వాసవి దేవి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో గంగవరం అనుముల ఇసుకల ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చిన్నారులకు వేద పురాణాల్లో భాగంగా వేషధారణలు వేసి వారికి బహుమతులు అందజేశారు. సాయంత్రం భగవద్గీత భక్తి పాటల పారాయణము పల్లకి సేవ,పురాణాల్లోని కథలు క్విజ్ కార్యక్రమం భగవద్గీత శ్లోకాలు నిర్వహించి బహుమతులు పంపిణీ , పిల్లలతోపాటు పెద్దల్లో కూడా భక్తి భావాలు కలిగించే

మహాలక్ష్మి అలంకరణలో గాయత్రి మాత

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీలో వెలసిన గాయత్రి మాత దేవాలయంలో నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజు గాయత్రీ మాత మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా గాయత్రి మాతకు పురోహితులు దేవాలయ ప్రాంగణంలో హోమాలు, అభిషేకాలు, పుష్ప లంకరణ, కుంకుమార్చన, మంగళ హారతులు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు గాయత్రి మాతను దర్శించుకుని కాయ, కర్పూరం, పూలు, పండ్లు అమ్మవారికి సమర్పించి, హారతి గైకొని తమ మొక్కులను తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఏసీసీ అండ్ హెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ రోషన్ రబ్బాజ్

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: యాంటీ కరెప్షన్ క్రైం అండ్ హ్యూమన్ ప్రొటెక్షన్ (ఏసీసీ అండ్ హెచ్‌పీ) రాష్ట్ర అధ్యక్షులుగా ముదిగుబ్బకు చెందిన షేక్ రోషన్ రబ్బాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు కైలాష్ శర్మ చేతుల మీదుగానియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ రోషన్ రబ్బాజ్ మాట్లాడుతూ.. కరెప్షన్ లేని సమాజ స్థాపన కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి యాంటీ కరెప్షన్ క్రైం అండ్ హ్యూమన్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల జాతీయ అధ్యక్షులు కైలాష్ శర్మకు కృతజ్ఞతలు తెయజేశారు.

మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన ఉద్భవ మహాలక్ష్మి

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో కొలువైన శ్రీ ఉద్భవ మహాలక్ష్మి అమ్మవారు దసరా శరన్నవ రాత్రులలో భాగంగా ఆదివారం మహాలక్ష్మిగా భక్తులుకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి కుంకుమ అర్చనలు, అభిషేక పూజలు చేశారు. అమ్మ వారిని పట్టు వస్త్రాలతో విశేష పుష్పాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మయూరం బాలాజీ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహేశ్వర దేవిని శాకాంబరిగా అలంకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చంద్రగిరి గ్రామం నందు వెలసిన శ్రీగిరి శక్తి పీఠం మహేశ్వరి దేవిని ఆదివారం నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శాకాంబరి దేవిగా అలంకరించి విశేష పూజలను నిర్వహించి భక్తాదులకు ప్రసాదాలు అందజేసి శ్రీగిరి శక్తి పీఠం విచ్చేసిన వారికి అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశామని శ్రీగిరి శక్తి పీఠం అధిపతి దేవేంద్రస్వామి తెలిపారు.

గుడిబండలో రచ్చబండ

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని శ్రీ తుమ్మలమారమ్మ దేవాలయం ఆవరణంలో వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కూటమి ప్రభుత్వం పై విరుచుకో పడ్డారు. వైసిపి పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు నాయకులకు జగన్మోహన్ రెడ్డి తండా దండలు ఎప్పుడు ఉంటాయని అలాగే గ్రామాలలో కూటమి నాయకులు అలజడి సృష్టిస్తూ కేసులు బనాయిస్తున్నారని రాబోయే కాలంలో సరైన గుణపాఠం తప్పదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాత లింగప్ప,మాజీ డీలర్ నాగరాజు, పంచాయతీ అధ్యక్షుడు నాగేంద్ర రైతు విభాగ అధ్యక్షుడు మంజునాథ్ యూత్ అధ్యక్షులు గోవిందరాజులు మాజీ ఆర్.బి.కె చైర్మన్ మంజునాథ్,వైకాపా నాయకులు తిప్పేస్వామి సయ్యద్ కరుణ, కరిలింగప్ప వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యతో ప్రజలు సతమతం

విశాలాంధ్ర-గుంతకల్లు : స్థానిక పట్టణంలో రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుడ్ కోర్టులు, సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనమిస్తూ ట్రాఫిక్కుకు పూర్తి అంతరాయం కలిగిస్తున్నారు. పాత బస్టాండ్, ఇటువుల రైల్వే స్టేషన్ రోడ్డులో కొత్తగా షాపింగ్ మాల్ లు రావడంతో మరింత ఇబ్బందికరంగా ఉంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి అవసరాల కోసం, ప్రయాణం కోసం ప్రజలు ఈ రోడ్డు గుండా రైల్వే స్టేషన్ కు షాపింగ్ మాల్స్ కు అధికంగా వస్తున్నారు. ఎప్పటి నుంచో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పట్టణ సిపిఐ పార్టీ తరఫున కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ విషయంలో సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో రోడ్డు విస్తీర్ణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పాత బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డులో ఫుడ్ కోర్టులు, మోటార్ సైకిల్ లు రోడ్లపై ఎక్కువ ఉండడం ఫుడ్ కోర్ట్ లు పెట్టుకొని ఉన్నవారి వద్ద బిల్డింగ్ యజమానులు వేలకు వేలు బాడుగుల పేరుతో వసూలు చేస్తున్నారు. గవర్నమెంట్ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు బాడుగలు వేలకు వేలు తీసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదారి పడుతోంది. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా భరోసా

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో వైసిపి కార్యకర్తలకు అండగా భరోసా కోసం ఏర్పాటుచేసిన డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ కరపత్రాలను రాష్ట్ర వైఎస్సార్సీపి జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి ఆదివారం విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయానికి గురి అయిన వైసిపి కార్యకర్తలకు పార్టీ అండగా భరోసా కల్పించడం కోసం డిజిటల్ బుక్‌క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు టీ లక్ష్మీదేవి మండల జాయింట్ సెక్రటరీ రామాంజనేయులు, తలారి శివయ్య, రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి, కమలపాడు రంగా మోపిరెడ్డి నాగార్జున రామకృష్ణ,సాంబ శివుడు, లక్ష్మీ రెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రసాదరెడ్డి ,నారాయణరెడ్డి, వేలూరు జగదీశ్వర్ నాయుడు, హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి గరుడసేవ రూపంలో వాసవి మాత

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆదివారం శ్రీవారి గరుడ సేవ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.మధ్యాహ్నం కీర్తనలు భక్తిపాటలు, పడగా,లక్ష్మయ్య భగవద్గీత గానం చేశారు. పామిడి ఆర్య వైశ్యసంఘం, మహిళా మాతృ మండలి వారు విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం రాత్రి బాలలతో "దైవ భక్తి -దేశ భక్తి"పెంపొందించేందుకు విచిత్ర వేష ధారణ, వ్యాసరచన పోటీలు, వాసవి మాతృ మండలి వారు నిర్వహించారు. ఈకార్యక్రమంను ఆర్య వైశ్యసంఘం అధ్యక్షులు ఉపేంద్ర ఆధ్వర్యంలో చేపట్టారు. వచ్చిన భక్తాదులకు రిటైర్డ్ పశువైద్యాధికారి తల్లం. శ్రీనివాసులుశెట్టి, ఆయన కుమారులు రమేష్ బాబు, సతీష్,సురేష్ వారు పూజ నిర్వాహంలో భాగంగా ఉదయం పులిహోర వాంగీబాత్,రాత్రికి అల్పాహారం అందించారు. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి గుత్తి ఇంచార్జ్ యువకిశోరం గుమ్మనూర్ ఈశ్వర్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యుల పేరున పురోహితులు అర్చనలు చేశారు. ఆయనకు ఆర్యవైశ్య సంఘం వారు ఘనంగా సత్కరించారు. వారి కోరిక మేరకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘం కులస్తులకు స్మశాన స్థలం మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసురెడ్డి, మోహన్ కృష్ణ, జింకల సంజీవ, చిలకల రాజగోపాల్, పి ఆర్ కె బాబు, అశోక్, ముసలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉషశ్రీ చరణ్ కుమార్తె జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అమరాపురం: వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుతం శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, కుమార్తె, జాహ్నా పుట్టినరోజు వేడుకల్ని ఆదివారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణంలో హెసరగట్ట లోని కర్ణాటక జనసేన ట్రస్ట్ వృద్ధాశ్రమం నందు వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హలుకూరు గ్రామానికి చెందిన కాంతరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు సీట్లు పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్నదానం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తోపాటు ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులు హలుకూరు కాంతరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తాళాలు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిబ్బంది ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకే తమ విధుల నుంచి వెళ్లిపోతున్నారని, దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటలకు రావలసిన సిబ్బంది రాకముందే 3 గంటలకు వెళ్ళిపోయారు. సిబ్బంది ముందే వెళ్లిపోతే ప్రభుత్వం నిర్దేశించిన కార్యాలయ సమయం ముగిసే వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండాల్సిన సిబ్బంది, ముందస్తుగానే వెళ్లి పోయారు. ఈ పరిస్థితి వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు సకాలంలో సేవలు వైద్య పొందలేకపోతున్నారు.స్టాఫ్ నర్సు వెళ్లిన అనంతరం, పి.కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కుక్క కాటు గురైన ఒక వ్యక్తి రేబిస్ వ్యాక్సిన్ కోసం కేంద్రానికి వచ్చారు.ఆసుపత్రిలో ఎవరూ లేకపోవడంతో నిరుపాయంగా తిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఇలాంటి అత్యవసర చికిత్స అవసరమైన సందర్భాలలో వైద్య సహాయం లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సిబ్బంది పూర్తి సమయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చండీ దేవిగా దర్శనమిచ్చిన పెద్దమ్మ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు పెద్దమ్మ ఆలయంలో అమ్మవారికి చండీ దేవిగా భక్తులకు ప్రజలకు దర్శనమిచ్చారు. కూరగాయలతో నిమ్మకాయల హారాలతో అమ్మవారిని అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పూజారి పెద్దన్న తెలిపారు. ఈ ఉత్సవాలు విజయదశమి పండుగ రోజు ముగుస్తాయన్నారు.

వైభవంగా చండీయాగం

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలో శరన్నవరాత్రుల భాగంగా అనేక చోట్ల దుర్గమ్మ వారి విగ్రహాలను ఆదివారం ప్రతిష్ట చేశారు. హిందూపురం వీడి రోడ్డు నందు జగదాంబ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న నేపథ్యంలో అమ్మవారి ముందు చండీయాగాన్ని శాస్త్రోత్తంగా వేదమంత్రాలు తో అనేక రకమైన మంగళ ద్రవ్యాలతో హోమం నిర్వహించారు. తొలత కలశ పూజ అనంతరం హోమం నిర్వహించారు. పూర్ణాహుతి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు. అనంతరం బాలికల పాదాలను కడిగి అమ్మవారుగా భావించి కుమారి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, డీఎస్పీ. మహేష్, సిఐలు ఆంజనేయులు, కరీం, టీడీపి నాయకులు అమర్నాథ్, బాలసుబ్రమణ్యం, బీజేపీ నాయకులు ఆదర్శ, పార్థసారథి, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, దేవాంగం శంకరప్ప, మండప నిర్వాహకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు తోడు

తలారి రంగయ్య భరోసా..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : వైసీపీ కార్యకర్తలకు పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారని, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల అరాచకాలకు తగిన బుద్ధి చెప్పేందుకే 'డిజిటల్ బుక్'ను తీసుకొచ్చారని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎక్కడైనా పార్టీ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తే 'డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్'లో నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామితో కలిసి డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు పెరిగిపోయాయని వైసీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం డిజిటల్ బుక్ ఆధారంగా వారికి చట్ట బద్ధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, కౌన్సిలర్లు, మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు జెడ్పీటీసిలు పార్టీ శ్రేణులు అనుబంధ, విభాగాల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.